# ప్రజాశక్తి

ఆదివారం 13 నవంబర్ 2022 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



పల్నాడు జిల్లా చిలకలూరిపేట నిరసనలో మాట్లాడుతున్న గుంటూరు విజయకుమార్




గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజ నిరసనలో మాట్లాడుతున్న పాశం రామారావు

## మోడీకి ఏపిలో పర్యటించే నైతిక హక్కు లేదు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వెల్లువెత్తిన నిరసనలు

4,5లో వార్తలు

## చిన్నారులతో సహా తల్లి ఆత్మహత్యాయత్నం

తల్లి, కుమారుడు మృతి, కుమార్తె పరిస్థితి విషమం





భర్తే కారణమని మృతురాలి తండ్రి ఆరోపణ

వార్త మెయిన్‌లో

21,22తేదీల్లో చిలకలూరిపేటలో

## కౌలు రైతుల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

కెఎస్ లక్ష్మణరావు, వై రాధాకృష్ణ

వార్తలు మెయిన్‌లో

# కనీస మద్దతు ధర దక్కేనా..!

- తేమ శాతం కీలకం
- డ్రై మిషన్లు ఉంటేనే రైతులకు మేలు
- లేదంటే నష్టాలకు విక్రయం తప్పదు
- వాలంటీర్లతో ధాన్యం కొనుగోలులో మార్పు వచ్చేనా?



కల్లంలో ఆరబోసిన వడ్లు (ఫైల్)

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు,పల్నాడు జిల్లాల్లో ఈ ఏడాది ధాన్యం కొనుగోలులో రైతులకు కనీస మద్ధతు ధర లభించడం ప్రశ్నార్ధకంగా మారింది. గతేడాది కన్నా ఈ ఏడాది రెండు జిల్లాల్లో వరి విస్తీర్ణం తగ్గింది. గుంటూరు జిల్లాలో 1.69 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగాల్సి ఉండగా 1.54 లక్షల ఎకరాల్లో సాగు అయింది. పల్నాడు జిల్లాలో 1.10లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని అంచనా వేయగా 95 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. దిగుబడి కనీసం 30 బస్తాలు వస్తుందని ఆశిస్తున్నారు. గతేడాది కన్నా ఈ ఏడాది 30 వేల ఎకరాల్లో వరి సాగు తగ్గింది. మరో 10 రోజుల్లో తెనాలి డివిజన్‌లో కోతలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపధ్యంలో సాగు విస్తీర్ణం తగ్గడం వల్ల ధర పెరుగుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్‌బికేల ద్వారా ధాన్యం కొంటున్నట్టు రికార్డు చేసి మిల్లర్లు నేరుగా రైతులతో అంతర్గత ఒప్పందం చేసుకుని 'క్యాష్ క్యారీ' పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేసిన పరిస్థితులు గత ఏడాది చోటుచేసుకున్నాయి. గతేడాది కనీస మద్ధతు ధర ప్రకారం 75 కిలోల బస్తా రూ.1475కు కొనుగోలు చేయాల్సి ఉండగా బస్తా రూ.1100 కన్నా తక్కువ ధరకు మిల్లర్లు కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి వెంటనే పైకం అందచేసే వారు. మిగతా రూ.375 రైతుల ఖాతాల్లో ప్రభుత్వం సొమ్ములు జమచేసిన తరువాత మిల్లర్లు ఇచ్చేలా అంతర్గత మౌఖిక ఒప్పందాలు జరిగాయి. అంతేగాక బస్తాకు 3 నుంచి ఐదు కిలోల తరుగు కూడా మిల్లర్లు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ సొమ్ముల్లో మిల్లర్లు, కొంత మంది అధికారులు వాటాలుగా పంచుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం ఆర్‌బికేల ద్వారా కొనుగోలు చేసినట్టు చూపుతున్నారు. గతేడాది అమలు చేసిన ఆంక్షలనే ఈఏడాది కూడా అమలు చేస్తున్నారు. ధాన్యం యంత్రాల ద్వారా నూర్పిడి చేసిన వారం పాటు దాదాపు 20 నుంచి 30 శాతం తేమ ఉంటుంది. 17 శాతంకు మించి తేమ ఉంటే మిల్లర్లు కొనుగోలు చేసే పరిస్థితిలేదు. ఒకవేళ నూర్పిడి అయిన వెంటనే యధాతథంగా కొనాలంటే 3 నుంచి 6 కేజీల వరకు తరుగు చెల్లించక తప్పని పరిస్థితి నెలకొంది. ధాన్యం ఆరబెట్టుకునేందుకు రైతులకు స్థలం లేక కల్లంలోనే

2లో



కురగల్లులో చేతులెత్తి వ్యతిరేకత తెలుపుతున్న గ్రామస్తులు

## మాస్టర్ ప్లాన్‌కు ససేమిరా..

రాజధాని 17 గ్రామ సభల్లోనూ చేతులెత్తి వ్యతిరేకత

బోరుపాలెం సభలో అనుకూలంగా ఒకరు

వార్తలు మెయిన్‌లో




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వార్త మెయిన్‌లో

## కనీస వేతనాలు అమలు చేయాల్సిందే..

మహిళా ఉద్యోగులపై వివక్ష తగదు

అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి, ఎమ్మెల్సీ కెఎస్

25-27 తేదీల్లో గుంటూరులో యూనియన్ 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు




మాట్లాడుతున్న ఎం.ఎ.చిష్టి తదితరులు 8లో

## నేడు ఆవాజ్ జిల్లా మహాసభ

# వర్సిటీలో హోరాహోరీగా రెవెన్యూ క్రీడలు

అలరించిన సాంస్కృతిక కార్యాక్రమాలు - ప్రముఖ గాయని జిల్లా వాసి సునీతకు ఘన స్వాగతం - నేడు ముగింపు సభ

















(ప్రజాశక్తి - ఎఎన్‌యు)

వార్త మెయిన్‌లో

## కనీస మద్దతు ధర దక్కేనా..!

(మొదటి పేజీ తరువాయి)

విక్రయించుకోక తప్పని స్థితి నెలకొంది. ఈ పరిస్థితిని ఆసరా చేసుకుని మిల్లర్లు, దళారీలు పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. అయితే ఈ ఏడాది మిల్లర్ల పాత్ర లేకుండా వాలంటీర్లు, రెవెన్యూ అధికారుల పాత్ర పెంచామని అధికారులు చెబుతున్నారు. వివిధ స్థాయిలో

ఒక్కో ఆర్‌బికే పరిధిలో ముగ్గురు వాలంటీర్లు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గోతాలు సరఫరా, లోడింగ్, అన్‌లోడింగ్‌కు ముఠా కూలీలు ఏర్పాటు, పొలం నుంచి ఆర్‌బికే ద్వారా మిల్లుకు పంపేందుకు వాహనాలను అందుబాటులోకి ఉంచడం వాలంటీర్లు బాధ్యతగా నిర్ణయించారు. వే బ్రిడ్జిల వద్ద కాటాల పరిశీలన చేస్తారు. ధాన్యం నాణ్యత పరిశీలన తరువాత ధర నిర్ణయించాలని ఆదేశాలు వచ్చాయి. కల్లంలో ధాన్యం పరిశీలన చేసినప్పటి నుంచి ప్రతి స్థాయిలో వాలంటీర్లు ఫోటోలు ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి. వాలంటీర్లపై విఆర్‌వో, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ తహశీల్దార్ చూస్తారు.

మిల్లు వద్ద కస్టోడియల్ అధికారిగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉంటారు. రైతులతో కల్లం దగ్గర, కాటా వేసే వే బ్రిడ్జి వద్ద, మిల్లు వద్ద వాలంటీర్లు సిబ్బంది ఫోటోలను పంపాలని ప్రభుత్వం ఆదేశించింది. తేమ శాతం ప్రధాన సమస్యగా ఉన్నందున ధాన్యం ఆరబెట్టుకునే అవకాశం లేనందున డ్రై మిషన్లు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. ఏ గ్రేడ్‌కు క్వింటాలుకు రూ.2060, సాధారణ రకం ధాన్యంకు రూ.2040గా ఎంఎస్‌పిగా నిర్ణయించారు. 75 కిలోల బస్తా ఏగ్రేడ్ రూ.1545, సాధారణ రకం రూ.1530కి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మద్దతు ధర ఎంత వరకు లభిస్తుందనేది వేచిచూడాల్సిందే.




జగనన్న కాలనీలను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

## జగనన్న కాలనీ పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నిర్మిస్తున్న ఇళ్లనిర్మాణాలను జిల్లా వ్యాప్తంగా జనసేనపార్టీ నాయకులు శనివారం పరిశీలించారు. పత్తిపాడు నియోజకవర్గం బుడంపాడులో 'జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు' కార్యక్రమంలో లబ్ధిదారుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బుడంపాడు జగనన్న కాలనీని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు వడ్డాణం మార్కండేయ బాబు,అడపా మాణిక్యాలరావు,నారదాసు రామచంద్ర ప్రసాద్, ఆళ్ల హరి,త్రినాద్, నగర అధ్యక్షులు నేరేళ్ల సురేష్, కార్పొరేటర్ దాసరి లక్ష్మి, చింత రాజు ,పావులూరి కోటి,కొర్రపాటి నాగేశ్వరరావు పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

## నేటితో ముగియనున్న శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- తాడేపల్లి

పట్టణంలోని సీతానగరం చినజీయర్‌స్వామి ఆశ్రమంలో ఎపి మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న బాలసంస్కార కేంద్రాల ఉపాధ్యాయుల రాష్ట్ర శిక్షణా తరగతులు ఆదివారంతో ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆశా వర్కర్ల కృషి భేష్!

- పిల్లల ఆరోగ్య సేవల్లో రాష్ట్రం ప్రథమ స్థానం
- ప్రశంసించిన కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ అశోక్ కుమార్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వైద్యఆరోగ్య శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ అర్జున్‌రావు, డాక్టర్ దేవి, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవడంలో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ అశోక్ కుమార్ ప్రశంసించారు. గుంటూరు జిజిహెచ్ శుస్తత హాలులో శనివారం "పిల్లలకు వచ్చే వ్యాధుల్లో న్యూమోనియాను గుర్తించి నివారణా చర్యలు తీసుకోవడం" పై ఎయన్‌ఎం, ఆశా కార్యకర్తలకు నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన ప్రసంగించారు. సదస్సుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అధ్యక్షత వహించారు. పిల్లల సంరక్షణ విషయంలో ఆశా కార్యకర్తల కృషి ఎంతో ఉందని డాక్టర్ అశోక్ కుమార్ అన్నారు. ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవల వల్ల జాతీయ స్థాయిలో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో సేవల్ని ఇంకా ముందుకు తీసుకుని వెళ్లేందుకు ఆశా కార్యకర్తలు మరింతగా కష్టపడాలని ఆయన సూచించారు. గర్భిణిలను ఆశా కార్యకర్తలు ఆసుపత్రికి జాగ్రత్తగా తీసుకుని వెళ్ళుతున్నారనీ, అదేవిధంగా చిన్నారులకు ఊపిరితిత్తుల సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గానీ , జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు గానీ తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారులలో వచ్చే నిమోనియా వ్యాధి పట్ల తల్లులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**శ్వాస సంబంధిత సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి:జె.నివాస్**

శ్వాస సంబంధిత సమస్యలున్న చిన్నారుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జె.నివాస్ అన్నారు. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండే లక్షణాలు చిన్నారుల్లో కనిపిస్తే వెంటనే ఆశా కార్యకర్తలు వైద్యులను సంప్రదించి చికిత్స అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు మూడు రోజుల చిన్నారుల నుంచి ఆరు నెలల వరకు ఉన్న వారిని కాపాడుకునే విషయంలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమైందన్నారు. పిల్లలకు వైద్యం అందుతోందా లేదా, బలంగా ఉన్నారా లేదా అనే విషయాల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. వారంలో ఒకసారి తల్లుల ఇళ్లకు వెళ్లి తగు సూచనలివ్వాలన్నారు. పిల్లల సంరక్షణ పట్ల ఎయన్ ఎంలు, ఆశా కార్యకర్తలు తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల కాలంలో చిన్నారుల్లో గాలి పీల్చుకోలేక పోవడం, ఊపిరి తిత్తుల సమస్యల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మరణాలను అరికట్టాలంటే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించే బాధ్యత ఆశా కార్యకర్తలపై ఉందన్నారు. బాల్యం ప్రశాంతంగా ఊపిరి తీసుకోవాలంటే న్యూమోనియా లక్షణాలను వెంటనే గుర్తించాలి అనే కరపత్రాన్ని డాక్టర్ అశోక్ కుమార్, జె నివాస్‌లు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ అర్జున రావు, డాక్టర్ దేవి, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**జిజిహెచ్‌లో పలు విభాల సందర్శన**

కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ అశోక్ కుమార్ , ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జె.నివాస్ ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించి చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. చిన్నారుల విషయంలో ఏమాత్రం అశ్రద్ధ వహించవద్దని సూచించారు. సరిగా వైద్య సేవలు అందుతున్నాయా అని తల్లులను అడిగి తెలుసుకున్నారు.

## పెరిగిపోతున్న సైబర్ మోసాలు

- కాల్, మెస్‌జ్‌లతో లూటీ
- ఖాతాలో నగదు మాయం

ప్రజాశక్తి - దుగ్గిరాల

సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.ఓ చిన్న మెస్‌జ్‌తో ఖాతాల్లోని నగదు మొత్తం ఖాళీ అవుతుంది. ఈ క్రింది లింక్‌ను క్లిక్ చేయండి మీ బ్యాంక్ అకౌంట్‌కి ఈ-కెవైసి చేయండి అంటూ వస్తూంటాయి. అలాగే మరికొన్ని మేసేజ్‌లు పొరబాటున మీ ఖాతాలో వేరే వారి నగదు జమ అయిందని మేసేజ్ వస్తుంది. గంట తర్వాత మళ్లి మీ అకౌంట్‌లో జమ చేస్తాం అంటూ మెసేజ్ వస్తుంది. ఇలా ఒకటేమిటి రోజుకో వంద మెసేజ్‌లు మన ఫోన్‌లో చక్కర్లు కొడుతుంటాయి. పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే తదితర ఆన్లైన్ మెసేజ్‌లూ వస్తుంటాయి. ఏమాత్రం అవకాశం ఇచ్చినా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు మాయమై పోతాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు ఎక్కువగా సైబర్ మోసగాళ్ల బారిన పడుతున్నారు. ఎంత జాగ్రత్తగా ఉన్నా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్ల మోసాలు చేసే పద్ధతులు మార్చుకుంటున్నారు. బ్యాంకు ఖాతాలో నగదు ఉంటే చాలు విచ్చలవిడిగా వివిధ భాషల్లో భాషలో ఫోన్లు వస్తున్నాయి. మీరు ఏ భాషలో మాట్లాడగలరని దక్షిణాది రాష్ట్రాల ప్రజలు మాట్లాడే అన్ని భాషలు చెబుతున్నారు. ఇటీవల దర్గిరాల మండలంలోని ఒక గ్రామానికి చెందిన మహిళ వివరాలు చెప్పగా బ్యాంకులో నగదు మాయమైనది. తర్వాత మళ్లీ ఫోన్ చేసి ఓటిపి వస్తుంది మళ్ళీ చెప్పండి అన్నారు. కొద్దిరోజుల తర్వాత బ్యాంకుకు రాగా ఖాళీగా ఉన్న అకౌంట్ చూసి లబోదిబోమన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ భాషల్లో ఫోన్లు చేస్తున్నారు. అలాగే మండల కేంద్రంలోని ఒక బ్యాంకులో ఖాతా ఉన్న ఒక ఖాతాదారుడుకి క్రమం తప్పకుండా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. సోమవారం నాడు 9122629193 31 అనే నంబర్ నుండి, బుధవారం నాడు 91797806 9217 నంబర్ నుండి, శుక్రవారం నాడు మళ్లీపై నెంబర్ నుండి నేరగాళ్ల ఫోన్లు చేసి వివరాలు అడిగినట్లు తెలుస్తుంది. అయితే మొదటి నెంబర్ నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌కు ఫోన్ స్క్రీన్ ఎరుపు రంగులో మారి 'జంక్' అనే పదం వస్తుంది. ఇలా తరచూ రావడంతో వినియోగదారులు ఆందోళనలు మొదలౌవుతున్నాయి.

డెలా ఇట్ ఇండియా అనే సంస్థ జరిపిన సర్వేలో వచ్చే రెండేళ్లలో అన్ని బ్యాంకుల ఖాతాదారులు మోసాలకు గురి అవుతారని హెచ్చరించింది. ప్రభుత్వాధికారుల బ్యాంకింగ్ మోసాలు జరిగినప్పుడు 1930కు ఫోన్ చేయమని చెప్పడం, అవగాహన సదస్సులు నిర్వహించడం తప్ప ఆశించిన పురోగతి కనిపించిన దాఖలాలు లేవు. బ్యాంకు ఖాతాలో అధిక మొత్తంలో నగదు ఉన్నవారికి ఆన్‌లైన్ ఫోన్ కాల్స్ రావడంపై అనేక అనుమానాలు వస్తున్నాయి. బ్యాంకు అధికారులు సైతం ఖాతాల్లో పెద్ద మొత్తంలో నగదు ఉంచవద్దు, స్థిరాస్తులు కొనుక్కోమని ఖాతాదారులకు సలహాలు ఇస్తున్న సందర్భాలు లేకపోలేదు. మరికొందరు ఖాతాదారులు మాత్రం బ్యాంకు ఖాతాల్లో నుండి డబ్బులు డ్రా చేసి లాకర్లలో భద్రపరచుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లను గుర్తించి వారి నుంచి ప్రజలను డబ్బును కాపాడాలని, ఖాతాదారులు ప్రజలు కోరుతున్నారు.

## ప్యారిస్ పారడైజ్‌తో తెనాలి విస్తరణ మరింత వేగవంతం

**- తెనాలి మున్సిపల్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు**

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్యారిస్ పారడైజ్‌తో తెనాలి విస్తరణ పనులు మరింత వేగవంతంగా జరుగుతున్నాయని తెనాలి మున్సిపల్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు అన్నారు. శనివారం శరవణ యూనివర్సల్ ప్రాజెక్ట్ విజ్ఞాన్ యూనివర్సిటీ సుద్ధపల్లి గ్రామంలో అభివృద్ధి చేస్తున్న ప్యారిస్ పారడైజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ శరవణ సిఆర్‌డిఏ అప్రూవ్డ్ లేఅవుట్‌తో అనేక వెంచర్లు విజయవంతంగా నిర్వహిస్తుందని అన్నారు. విశిష్ట అతిది న్యూఢిల్లీలోని సుగంధ ద్రవ్యాల బోర్డు డైరెక్టర్ అక్కిశెట్టి బాబురావు ప్యారిస్ పారడైజ్ బ్రోచర్‌ను విడుదల చేశారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ కష్టమర్ల సంతోషమే లక్ష్యంగా పనిచేసే శ్రీ శరవణ సమస్థ పూర్తిగా అభివృద్ధిని చేసిన



ప్యారిస్ ప్యారడైజ్ లోగోను ఆవిష్కరిస్తున్న చైర్మన్ కోటేశ్వరరావు

స్థలాలనే అందిస్తుందని అన్నారు. అందువల్లనే ఇంతటి విజయం సాధిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ శరవణ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ భూమిపై పెట్టిన పెట్టుబడి ఎప్పుడు వృథా కాదు అని ప్రస్తుతం మన నివాసానికి మాత్రమే కాకుండా రేపటి రోజు మన వారసులకు సురక్షితంగా అందించగలిగే ఆర్థిక భరోసా ఇళ్ల స్థలాలు అని అన్నారు. శరవణ సిఈఓ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ తమ సంస్థ రియల్ ఎస్టేట రంగంతో పాటుగా నిర్మాణ రంగంలో ఉన్నందున కస్టమర్ల కోరిక మేరకు ఇల్లు కూడా నిర్మించి ఇవ్వాగలమన్నారు .అనంతరం భారతీయ సుగంధ ద్రవ్యాల బోర్డు డైరెక్టర్ అత్తిశెట్టి బాబురావును శ్రీ శరవణ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. పారీస్ పారడైజ్ తొలిరోజు కస్టమర్లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఒరిజినల్ కంచిపట్టు చీరలను అందించారు .సభలో సుద్ధపల్లి సర్పంచ్ నాగిశెట్టి రాఘవరావు, వేజెండ్ల సర్పంచి జువ్వ హైమావతి ,శలపాడు మన్యం వేణుగోపాలరావు, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు, తెనాలి యువజన నాయకులు చెన్ను శ్రీనివాసరావులు ప్రసంగించారు. కార్తీక మాసం సందర్భంగా ఉసిరి చెట్టు దగ్గర ప్రత్యేక పూజలు, చేసి ప్రారంభించారు. తెనాలికి చెందిన నాట్యాచార్యులు పెసర్లంక వసంత దుర్గ నేతృత్వంలో లక్ష్మీ నారాయణ కూచిపూడి నృత్యం కళానికేతన్ శిష్య బృందం కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నృత్య కళాకారులకు ఫణి, లతా, భవాని, ఆషారాణిలకు మెమొంటోళ్లు అందజేశారు. చీరాల కేపీ మెలోడియస్ ఆర్కెస్ట్రా బృందం మధుర గీతాలను ఆలపించారు.

## మంచపుకోడుతో కొట్టడంతో భర్త హతం



ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పురుషోత్తమపట్నంలోని 29వ వార్డులో షేక్ షర్మిల తన భర్త సత్తార్(43) హత మార్చిన సంఘటన శనివారం జరిగింది. సత్తాం నిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడు తుంటాడు. శనివారం ఉదయం కూడా తగాదాపడ్డ ఇద్దరూ కొట్టు కున్నారు. దీంతో, సహనం కోల్పోయిన షర్మిల పక్కనే వున్న మంచపు కోడుతో అతని తలపై బలంగా కొట్ట డంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భార్యాభర్తల గొడవ పడుతుండగా అడ్డువచ్చిన వీరి కుమా రుడికి తలకు దెబ్బలు తగి లాయి. అతనిని ఆసుపత్రికి తరలించారు. అర్బన్ సీఐ సి.రాజేశ్వం రావు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బ్రష్ చేసుకుంటూ నదిలో జారిపడి బాలుడి మృతి



ప్రజాశక్తి - అమరావతి

మండల పరిధిలోని ధరణికోటకు తొమ్మిదేళ్ల విద్యార్థి తొండపు మణికంఠ అలియాస్ అయ్యప్ప శుక్రవారం ఉదయం బ్రష్ చేసుకుంటూ నది వైపు వెళ్లి కాలుజారి నదిలో పడిపోయి మృతి చెందాడు. ఈ విషయాన్ని అమరావతి ఎస్సై కోటేశ్వర రావు తెలిపారు. మణికంఠ ధరణికోటలోని శాంతినికేతన్ స్కూల్‌లో రెండవ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం ఉద యం నుంచి కనపడ కపోవడంతో చుట్టుపక్కల పరిశీలించగా శనివారం ఉదయం నదిలో బాలుడి మృతదేహం తేలుతుం డటాన్ని తండ్రి సుధాకర్ గమనించి, ఈ విషయమై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అవ ంరావతి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తున్నట్లు తెలిపారు.



## గంజాయి స్వాధీనం.. అదుపులో ఇద్దరు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చిన్నకాకాని హాయిల్యాండ్ సమీపంలో నిఘా ఏర్పాటు చేసిన ఎస్ఈబీ సిఐ ఆధ్వర్యంలో బి. రవికుమార్, మండ్రు సంజయ్‌ల ను శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. చట్టవిరుద్ధంగా చేసే పనులపై నిరంతరం నిఘా ఉంటుందని సిఐ మారయ్యబాబు హెచ్చరించారు. ఈ దాడుల్లో హనుమంతరావు, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# మామ ఇంటిని తగలబెట్టిన అల్లుడు అరెస్ట్

ప్రజాశక్తి-ఫిరంగిపురం

ఈ నెల 6వ తేదీన గొల్లపాలెం గ్రామంలో మామ ఇంటిని తగలబెట్టిన ఘటనలో అల్లుడుని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఉదయం గొల్లపాలెం క్రాస్ రోడ్డు వద్ద అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఫిరంగిపురం ఎస్ఐ తెలిపారు. గొల్లపాలెంకు చెందిన దార్ల ముసలయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక అబ్బాయి.

పెద్ద కుమార్తె ప్రసాదమ్మకు సుమారు పంతొమ్మిదేళ్ల క్రితం గుడిపూడి గ్రామానికి చెందిన కాసిమాల విద్యా సాగర్‌తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు. విద్యాసాగర్ తన భార్య తో తరుచూ గొడవ పడుతుండేవాడు. దీంతో, వాళ్లిద్దరిని సుమారు రెండు వారాల క్రితం ముసలయ్య గొల్లపాలెంకు తీసుకువచ్చాడు. అయినప్పటికి విద్యా సాగర్ తన భార్యను రోజు కొడు తుండ టంతో ఆమెను గ్రామంలోనే అన్న వర సైనా దార్ల వేళాంగిణి రాజు ఇంట్లో ముస లయ్య ఉంచాడు. 6వ తేదీ రాత్రి పద కొండు గంటల సమయంలో విద్యాసాగర్ బాగా మద్యం తాగి వచ్చి నిద్రపోతున్న తన మామతో గొడవపడ్డాడు.

అతన్ని ఇంట్లో నుండి తరిమేసి, బైక్ లో నుండి పెట్రోల్ తీసి మామ ఇంటిని తగలబెట్టాడు. సిమెం టు రేకుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ మేరకు ముసలయ్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. నిందితుడిని శని వారం అరెస్టు చేశారు.




## చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని మెల్లంపూడిలో చిరు వ్యాపారి మెగావత్ చందు నాయక్‌కు జీవనోపాధి కోసం, తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో శనివారం తెలుగుదేశం నాయ కులు తోపుడు బండిని అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు, మండల నాయకులు జంగాల వెంకటేష్, పఠాన్ కాసిం ఖాన్, టిడిపి గ్రామ అధ్యక్షులు ఎస్.కె నాగుల్, తెలుగు యువత మంగళగిరి నియోజకవర్గ నాయకులు ఎస్కే కాసింబాబు, తెలుగు మహిళ తాడేపల్లి మండల అధ్యక్షులు బి.కృష్ణ వందన, ఉపాధ్యక్షులు సొంటి కళ్యాణి, బిసి సంఘం మహిళా నాయకురాలు కాటూరి పావని తది తరులు పాల్గొన్నారు.

## మద్యం విక్రేత అరెస్ట్



ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పొన్నూరు మండలంలోని నండూరులో కె. శ్రీనివాసరావు అక్రమంగా మద్యం విక్ర యిస్తు న్నాడన్న సమాచారంతో అతన్ని శనివారం అరెస్టు చేశారు. పొన్నూరు సెబ్ ఎస్సై గీతిక తన సిబ్బందితో దాడి చేసి శ్రీనివాస రావును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ఎస్ఐ గీతిక మాట్లాడుతూ అక్రమంగా మద్యం నిల్వ ఉంచి అమ్మకాలు జరపడం నేర మన్నారు. ఎవరైనా మద్యం అక్రమ అమ్మకాలు చేస్తుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## అవగాహన ఆధ్వర్యంలో గానకోకిల సుశీల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని అవ గాహన సంస్థ కార్యాలయంలో శనివారం గాన కోకిల, పద్మభూషణ్ పి.సుశీల 85వ జన్మదిన వేడుకలను మనమూ పాడుదాం రండి బృంద సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గాయకుడు డి.టి.సాయిబాబు మాట్లాడుతూ తన మదురమైన గాత్రంతో వేలాది పాటలు పాడి, శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న గాయకు రాలు సుశీల అని పేర్కొన్నారు. సుశీల ఏపీ నుండి ప్రాతినిధ్యం వహిస్తూ 1950 నుండి 1990 వరకూ దక్షిణ భారత దేశంలో అత్యంత విజయవంతమైన నేపథ్య గాయకురాలిగా రాణించారన్నారు. రచయిత పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ భాష ఏదైనా పాటను అర్థం చేసు కుని భావంలో లీనమై పరవశం చెందుతూ పాడటం సుశీల ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో మొగిలి, రవిచంద్ర, రాజశేఖర్ తదితరులు పాటలు ఆలపించారు.



## అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

అక్రమంగా నిల్వ ఉంచిన తెలంగాణ మద్యంను ఎస్ఈబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. ఎస్ఈబీ సీఐ ఎస్. కొండారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని గంగమ్మ తల్లి వీధి పక్కన కిరాణా దుకాణంలో మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారని సమాచారం మేరక దాడుల చేసి పట్టుకున్నామని తెలిపారు. ఫుల్ బాటిల్స్ రెండు కేసులు, ఆఫ్‌లు రెండు కేసులు పట్టుకోవటం జరిగిందన్నారు. వీటి విలువ సుమారు రూ.50 వేలు ఉంటందని తెలిపారు. నిందితులు నీరుమళ్ల శ్రీనివాసరావు, నీరుమళ్ల మల్లిలు అందుబాటులో లేరని తెలిపారు. మద్యంను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రాజీ చేసుకోదగిన కేసులకు లోక్ అదాలత్

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు నందు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 136 కేసులు పరి ష్కరించటం జరిగిందని జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, న్యాయ సేవాదికార సంస్థ ఛైర్మన్ మురళీ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 136 కేసులకు గాను రూ. 66,42, 434 కక్షిదారుల నుంచి వసూలు చేయట జరి గిందన్నారు. రాజీ చేసుకోదగిన కేసులను లోక్ ఆదాలత్ ద్వారా పరిష్కరిం చుకోవచ్చు న్నారు. క్షణికావేశంలో జరిగిన కేసులకు లోక్ అదాలత్ మంచి పరిష్కార మార్గమని ఆయన సూచిం చారు.

### 710 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నాలుగు న్యాయస్థానాల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ ను శనివారం నిర్వహించారు. నాలుగు బెంచ్ లుగా లోక్ అదాలత్ ను న్యాయమూర్తులు నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో 710 కేసులు పరిష్కార మయ్యాయి. 1,26,20,767 ఆర్థిక లావాదేవీలకు పరి ష్కారం లభించింది. 1వ బెంచ్ కి సినియర్ సివిల్ జడ్జి డి. నాగవెంకట లక్ష్మి ,2వ బెచ్ కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,3వ బెచ్ కు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.ప్రశాంతి 4వ బెచ్ కు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మహ మ్మద్ గౌసులు న్యాయమూర్తులు గా వ్యవ హరించారు. లోక్ అదాలత్ మెంబర్లుగా ఎన్.వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, కె.అనిల్‌కుమార్,జి.వెంకటశివలు వ్యవ హరించారు.

### 32 కేసుల్లో రాజీ

ప్రజాశక్తి -ఫిరంగిపురం

ఫిరంగిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివార జాతీయ లోక్ అదాలత్ నిర్వ హించారు. 25 ఐపిసి కేసులు, 7 ఎస్ ఎల్ ఎల్ కేసులలో మొత్తం 32 కేసులలో రాజీపడినట్లు అని ఫిరంగిపురం ఎస్సై లక్ష్మీ నారాయణ ఒడ్డి తెలిపారు.



## పేరేచర్ల లో జూదరులు అరెస్ట్

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల నాగార్జునసాగర్ బ్రాంచ్ కెనాల్ సమీపంలో పేకాట స్థావరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. గుంటూరుకు చెందిన ఎనిమిది మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుండి రూ. 36,500, 7 సెల్‌ఫోన్‌లు, 9 మోటార్ సైకిల్ లను మేడికొండూరు పోలీసులు సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేశారు.

# ప్రజలను మోసం చేసిన మోడీ

- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్
- ఏపిలో ప్రధాని పర్యటనపై వామపక్ష పార్టీల నిరసనలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి, అన్ని వర్గాల ప్రజలను ప్రధాని మోడీ మోసం చేశారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. వామ పక్ష పార్టీల నాయకులు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఏపీలో ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో పట్టణంలో శనివారం నిరసన ప్రద ర్శన నిర్వహించారు. నల్ల జెండాలు చేత పట్టి, నల్ల కండువాలు ధరించి 'గో బ్యాక్ మోడీ' అంటూ నినాదాలు చేశారు. అనం తరం అల్లూరి సీతా రామరాజు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏపిలో ప్రధాని పర్యటన చేయడమంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజ లను అవమానపర్చినట్టేనని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేశా రని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పోస్కో కం పెనీకి కారు చౌకగా కట్టపెట్టాలని ప్రయ త్నిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా ఇస్తా మని, విభజన హామీలు నెం వేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న మోడీని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏమీ అనకుండా కేంద్రం విధా నాలను అమలు చేస్తూ ప్రజా ఉద్యమాలపై దాడి చేస్తోందని, వామపక్ష, కార్మికులను అరెస్టు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమా ధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేంకమని నటిస్తున్న వైసిపి ప్రభుత్వం, దానిని అమ్మేం దుకు సిద్ధపడిన మోడీని ఆహ్వానించడం బాధాకరమన్నారు. ఉద్యమ నాయకులపై అక్రమ అరెస్టులు సరికాదని వెంటనే వారి ని విడదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సం ఘం అధ్యక్షులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు జి.రవిబాబు సిపిఎం సీనియర్ నాయ కులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయ నాయక్, సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెం కటేశ్వర్లు, సాతులూరి బాబు, సాతులూరి లూథర్, విల్సన్, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగ బైరు సుబ్బా యమ్మ, పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏపీ మహిళా సం ఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల పాల్గొన్నారు. **సత్తెనపల్లి టౌన్ :** ప్రధాని నరేంద్రమోడీ విశాఖ పర్యటనను నిరసిస్తూ కాంగ్రెస్, సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో సిపిఐ నాయకులు ఎన్.వేణు గోపాల్, ఇర్మియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి. జ్ఞాన్ రాజ్ పాల్, చాంద్ బాషా,ఎస్.మోహనరావు, జి.వెంకటేశ్వర్లు, జెట్టి శేఖర్, ప్రజాసంఘాల నాయకులు జె.పాల్ రాజ్, డి.కోటే శ్వర రావు, కె. జాన్‌బాబు, కె.ఆంథోని, జె. విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. **నరసరావుపేట:** విశాఖ ఉక్కు కర్మాగార ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య యుతంగా, శాంతియుతంగా ఉద్యమం నడుపుతున్న ఉద్యమకారుల ఆందోళన శిబి రాన్ని తొలగించడం, అడ్డు వచ్చిన కార్య కర్తలను అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా కోశాధికారి డి.శివకుమారి ఖండిం చారు. స్థానిక ధర్నా చౌక్ వద్ద విశాఖ ఉద్యమకారుల అక్రమ అరెస్టులకు నిర సనగా కార్యక్రమం చేపట్టారు. కార్య క్రమం లో సిఐటియు నరసరావుపేట మం డల కార్యదర్శి సిలార్ మసూద్, పి.మస్తాన్ వలి, సయ్యద్ హుస్సేన్, రబ్బాని, షేక్ మస్తాన్ వలి, ఎం.రాబాబు, షేక్ సుభాని, ఎం. ఆంజనేయులు పాల్గొన్నారు. **వినుకొండ:** స్థానిక శివయ్య స్తూపం సెం టర్‌లో నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో సిపిఎం నాయకులు కె.హనుమంతరెడ్డి, సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయ కులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ మండల కార్యదర్శులు బి. సాగర్, పి.వెంకటేశ్వర్లు, ఎ.పవన్‌కుమార్, ఏఐటి యుసి ఏరియా అధ్యక్షులు షేక్ చిన్న సుభాని, సిపిఎం నాయకులు పట్టణ కార్య దర్శి బొంకూరి వెంకటేశ్వర్లు, రైతు నాయ కులు శివరామకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్రుడు, నాసర్ బి, ఆశీర్వాదం తది తరులు పాల్గొన్నారు. **పిడుగురాళ్ల:** 'నరేంద్ర మోడీ గో బ్యాక్' అంటూ వామపక్ష పార్టీ ల ఆధ్వర్యంలో పిడుగురాళ్లలోని షాది ఖానా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

నిరసనలో సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీని వాసరావు, సిపిఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, సంపత్, వెంకటకృష్ణ,తుమ్మ వెంకయ్య, ముక్కంటి,షేక్ బాబు, రాఘ వులు, ఆదాం,కనకయ్య, పేరయ్య, మురికి పూడి చిన్న, కత్తి కోటయ్య,అంబటి బిక్షం, సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణా నాయక్,పి సుజాత, కృష్ణకుమారి పాల్గొన్నారు.


వినుకొండలో..


సత్తెనపల్లిలో..



పిడుగురాళ్లలో..


నరసరావుపేటలో..

## సెలవుల్లో పాఠశాలల నిర్వహణ దారుణం

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కోటా సాయికుమార్**

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

సెలవు రోజుల్లో కూడా పాఠశాలలను నిర్వహించటం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కోటా సాయికుమార్ అన్నారు. సెలవు రోజుల్లో నారాయణ, భాష్యం, శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తుండటపై భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి నాయకులకు విద్యార్థులు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు తరగతులు నిర్వహించి విద్యా ర్థులను ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కోటా సాయికుమార్ మాట్లాడుతూ ఈ విషయమై డీఈవో, ఎంఈవో దృష్టికి తీసుకు వెళ్లా మన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని విద్యార్థి నాయకులకు వారు హామీ ఇచ్చారన్నారు. ఫిర్యాదు చేసే సమయంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు లక్ష్మణ్, లతీపు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు. గతంలో కూడా ఎన్నోసార్లు ఎంఈఓకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పం దించలేదన్నారు. విద్యార్థులు ఎంతోమంది చదువు ఒత్తిడి తట్టుకోలేక గతంలో ఆత్మ హత్యలు కూడా చేసుకున్నారన్నారు.



## మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి-మాచర్ల

రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. స్థానిక రైలు గేటు సమీపంలో మాచర్ల నియోజకవర్గ వైసిపి పార్టీ ముస్లిమ్ మైనారిటీ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి యువజన సంఘ ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, మాచర్ల నియోజకవర్గ వైసిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ కరీముల్లా, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ జలీల్, కౌన్సిలర్లు షేక్ సుభాని, మదార్‌సాహెబు, సులేమాన్ పాల్గొన్నారు.



## గిరిజన ప్రాంతాల్లో నెలకోసారి ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇండియన్ రెడ్ క్రాస్ స్టేట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రతి నెల ఒక సారి గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వ హిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ స్టేట్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. శనివారం ఎర్రగొం డపాలెం వెళుతూ చిలకలూరిపేటలో రెడ్ క్రాస్ సభ్యులను కలిసి భవిష్యత్తు కార్యక్రమాలను గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనను రెడ్ క్రాస్ సొసైటీ మాజీ కార్యదర్శులు చుక్కా విన్సెంట్ పాల్ వంకాయలపాటి పార్థసారథి, ధూళిపాళ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ధరణికోటలో జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు

ప్రజాశక్తి - అమరావతి

చరిత రెడ్డి డిఫెన్స్ అకాడమీ నందు గుంటూరు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు శనివారం నిర్వహించారు. ఇందులో సుమారు వందమంది బాక్సర్లు వివిధ విభాగాల వారీగా పాల్గొన్నారు సుమారు 40 మందిని పైగా బాక్సర్లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా కె.వేణుగోపాలరావు సెక్రెటరీ పి శివరాం ప్రసాద్ , ఉపాధ్యక్షులు, ఉమ్మడి గుంటూరు జిల్లా బాక్సింగ్ అసో సియేషన్, కేకే సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ డైరెక్టర్ శ్యాం బాబు,గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రెటరీ శామ్యూల్ సుధాకర్ రెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ సి హెచ్ పద్మాకం హాజరయ్యారు.



# అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యానికి ప్రభుత్వాల కుట్ర

- ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మెట్టిల్డాదేవి
- నేడు యూనియన్ ప్రథమ మహాసభ

ప్రజాశక్తి-నరసరావుపేట

పేద, మధ్యతరగతి పిల్లలకు, గర్భిణిలకు, బాలిం తలకు లబ్ధి చేకూర్చే అంగన్వాడీ వ్యవస్థకు నిధులు తగ్గించి, నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మెట్టిల్దాదేవి అన్నారు. కోటప్పకొండ రోడ్డులోని ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వ హించారు. స్థానిక వినుకొండ రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం జరగనున్న ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం కోసం సన్నాహక సమావేశం నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్టిల్దా దేవి మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా యూనియన్ (సిఐటియు) అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ హాజరుకానున్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లా ప్రథమ మహాసభకు ప్రతి ప్రాజెక్టు నుండి వర్కర్స్ హెల్పర్స్ కు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ ప్రాధాన్యత సంతరించుకుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం అం గన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాలపై మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు. మహాసభలో అంగన్వాడీ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నరసరావుపేట ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు కవిత, నిర్మల, కమురున్ సుల్తాన్, సిఐటియు నరసరావుపేట మండల కార్యదర్శి సిలార్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

# మోడీకి ఏపిలో పర్యటించే నైతిక హక్కు లేదు

## జిల్లాలో వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వెల్లువెత్తిన నిరసనలు

**గుంటూరులో వామపక్షాలు నిరసన ప్రదర్శన**

**ప్రజాశక్తి-గుంటూరు**

విభజన ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం స్థానిక శంకర్ విలాస్ సెంటర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. తొలుత శంకర్ విలాస్ సెంటర్‌లో వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు కొద్దిసేపు నిరసన తెలిపి, అనంతరం లాడ్జి సెంటర్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. మోడీ గోబ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపిఐ ఎం.ఎల్ రెడ్‌స్టార్ జిల్లా కార్యదర్శి పిల్లి చెన్నకేశవరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కష్ణ, సిపిఐ ఎం.ఎల్.రెడ్ స్టార్ రవి తదితరులు మాట్లాడారు. విభజన హామీలైన ప్రత్యేక హోదా, రాజధాని, పోలవరం నిర్మాణానికి నిధులు ఇవ్వట్లేదని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు వంటి ఒక్క హామీ కూడా నెరవేర్చకపోగా, ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కు ఖర్మాగారాన్ని ప్రైటుపరం చేయాలని ప్రయత్నిస్తున్నాడని నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న ప్రధానికి జగన్ ప్రభుత్వం ప్రజాధనాన్ని వెచ్చించి స్వాగత ఏర్పాట్లు చేయటం ఏమిటని నాయకులు ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపియం నాయకులు వి.రాధాకృష్ణమూర్తి, అరుణ, నికల్సన్, చింతల శ్రీనివాస్, సిపిఐ నాయకులు మాల్యాద్రి పాల్గొన్నారు.

**కాజాలో 'గో బ్యాక్ మోడీ' అంటూ నిరసన**

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్**

రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలను గాలికి వదిలి ప్రజలను నట్టేట ముంచిన మోడీ గో బ్యాక్ అంటూ కాజా గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. మోడీ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో మోడీ గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భీమిరెడ్డి కోటేశ్వరి అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను విస్మరించి నేడు రాష్ట్రానికి సందర్శనకు రావడం సిగ్గుచేటన్నారు. రాజధానికి శంకుస్థాపన చేసి నిధులు కేటాయించకపోగా 3 రాజధానుల కు వత్తాసు పలకడం ఏమిటని ప్రశ్నించారు. విశాఖ రైల్వే జోన్ , పోలవరం కు నిధులు కేటాయించడం లేదన్నారు. ఎందరో త్యాగ ఫలితంగా విశాఖ ఉక్కును సాధించుకోగా నేడు దానిని ప్రైవేటీకరణ చేయాలని చూడడం ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ చేయడం లేదని హామీ విశాఖ కేంద్రంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటిని అదుపు చేయలేకపోతున్నారని చెప్పారు ఈ నేపథ్యంలో గో బ్యాక్ మోడీ అంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని వివరించారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి, అప్పికట్ల ప్రకాశ రావు, తమ్మ ప్రసాద్ రెడ్డి, సత్యమారెడ్డి, గోపాలరెడ్డి, సుమ, నిర్మల పాల్గొన్నారు.

**ఉండవల్లి సెంటర్‌లో నిరసన**

**ప్రజాశక్తి - తాడేపల్లి**

రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగ్గరాజుపట్నం పోర్టు అమలుచేయనందుకు నిరసనగా విశాఖ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడీని వ్యతిరేకిస్తూ సిపిఎం తాడేపల్లి టౌన్, రూరల్, రాజధాని డివిజన్ కమిటీ, సిపిఐల ఆధ్వర్యంలో సిపిఎం తీవ్రంగా ఖండించి, నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన మోడీ అంటూ ప్రత్యేకంగా తయారు చేయించిన చొక్కాలను సిపిఎం కార్యకర్తలు ధరించి తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన ప్రధానిమోడీకి వైసిపి ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచి ఎందుకు స్వాగతం చెబుతుందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పట్టణకార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, టి.వెంకటయ్య, ఎం.రామారావు, సిపిఎం నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టే కరుణాకరరావు, కె.వెంకటేశ్వరరావు, పల్లె కృష్ణ, ఎం. భాగ్యరాజు, ఈ. రామారావు, వి.వెంకటేశ్వరరావు, ఎస్కె. పీరుసాహెబ్, యు.పార్థసారథి, ఎస్.ముత్యాలరావు, డివి. భాస్కరరెడ్డి, బి.దశరథరామిరెడ్డి, ఎల్.ఆచారి, పి.గాంధీ ,సిహెచ్.సుందరరావు,కె.మేరీ,సుంకన్న, పాల్గొన్నారు



ఉండవల్లి సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు



పొన్నూరులో 'గో బ్యాక్ మోడీ' అంటూ నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు



పెదకాకానిలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

**పెదనందిపాడులో నిరసన**

**ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్**

ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చకుండా ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటన కు రావడాన్ని నిరసిస్తూ గో బ్యాక్ మోడీ అంటూ పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కాకుమాను నాగేశ్వరరావు మాట్లాడారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గాని, ప్రతిపక్ష నేత చంద్రబాబు గాని ప్రధానిని నిలదీయకపోగా ఆయనకు సాగిలబడడం క్షమించరాని నేర మన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఎవరినైనా ప్రశ్నిస్తానని చెప్పుకునే పవన్ మాటలు ఏమయ్యాయని . పాచిపోయిన లడ్డు మాటలు ఇప్పుడు మర్చిపోయారా అని ప్రశ్నించారు. గుప్పెడు మట్టి, చెంబెడు నీళ్ళు ఇచ్చిన మోడీని నిలదీయాల్సిన ముగ్గురూ ఈ రోజు మోడీ భజన చేస్తూ రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి రమేష్‌బాబు, ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, చుక్కా యానాదులు, సలీమ్, వంశీ, మద్దూరి రమణ, కొల్లా వెంకయ్య చౌదరి , జి. సాయిబాబు పాల్గొన్నారు.

**అదే గతి బీజేపీకి కూడా పడుతుంది : జెఎసి**

**మంగళగిరి :** ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ రైల్వే జోన్ హామీ అమలు చేయడంలో వైఫల్యం చెందారని, కాంగ్రెస్ కు పట్టిన గతి భవిష్యత్తులో బిజెపికి కూడా పడుతుందని నాన్ పొలిటికల్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు అప్పికట్ల శ్రీహరి నాయుడు అన్నారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. విభజన హామీలు ఆంధ్రుల హక్కు నినాదం పేరిట తాము ఉద్యమిస్తున్నామని ప్రధాని మోడీ హామీలన్నీ విస్మరించి ప్రజల్ని మోసం చేశారని మండి పడ్డారు.

**పెదకాకానిలో నిరసన**

ప్రధాని మోడీ విశాఖపట్నంలో పర్యటించడం నిరసిస్తూ గో బ్యాక్ మోడీ అంటూ సిపిఎం పెదకాకాని మండల కమిటీ ఆధ్వర్యంలో పెదకాకానిలో నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం పెదకాకాని మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ మోడీ ఏపికి తీరని నష్టం చేశారని విమర్శించారు. సిపిఎం నాయకులు బి సాంబయ్య, కె రాఘవయ్య, ఏ.నాగేశ్వరావు, జై రాజలక్ష్మి, రాములు, ఆర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## లోకేష్‌కు సంఘీభావంగా కోడెల శివరామ్ పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న కోడెల శివరామ్, కార్యకర్తలు

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ కోడెల శివరాం శనివారం రాజుపాలెం మండలంలో పాదయాత్ర నిర్వహించారు. రాజుపాలెం గ్రామంలోని వీర్లంకమ్మ దేవస్థానం నుండి దేవరంపాడులోని నేతి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు శివరాం పాదయాత్ర కొనసాగింది. టిడిపి కార్యకర్తలు, అభిమానులు శివరామ్‌కు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న రౌడీ పాలన పోయి ప్రజలు సుఖ సంతోషాలతో సంక్షేమం గా ఉండాలంటే చంద్రన్న పాలన మళ్లీ రావాలని కోడెల శివరాం అన్నారు. రాష్ట్రంలో గత మూడేళ్లలో ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ జగన్ రెడ్డి మానసిక ఆనందం పొందుతున్నారని, తన తండ్రి కోడెల శివప్రసాదరావును కూడా ఎంతో మానసిక వేదనకు గురిచేసి ఆత్మహత్యకు ప్రేరేపించారన్నారు. తమపై తప్పుడు కేసులు బనాయించారని దుయ్యబట్టారు. తమ కుటుంబం పై కక్ష సాధింపు చర్యలు చేపట్టిన ప్రతి ఒక్కరిని ప్రజలు గుర్తు పెట్టుకుంటున్నారని రాబోయే రోజుల్లో "ఓటు "అనే హక్కుతో తమ సత్తా చూపి కోడెల పై అభిమానాన్ని చూపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.మంత్రి అంబటి రాంబాబు తలకు రోజుకు ఒక రంగు మారుస్తుంటారని, నియోజకవర్గం అభివృద్ధి మాత్రం పట్టించుకోరని అన్నారు. తన తండ్రి కోడెల శివప్రసాదరావు హయంలో జరిగిన అభివృద్ధి తప్ప గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. తెలుగు మహిళ నాయకులు కార్యకర్తలు, తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, టిడి పి కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాట్కోలో మ్యామోగ్రామ పరికరం

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిది**

:ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో కేంద్రంలో త్వరలో రూ.1కోటి విలువ గల మ్యామోగ్రామ పరికరాన్ని రోగులకు అందుబాటులో తీసుకొస్తున్నట్లు నాట్కో కేంద్ర వ్యవస్థాపకులు నన్నపనేని వెంకయ్య చౌదరి అన్నారు. శనివారం నాట్కో కేంద్రాన్ని ఆయన సందర్శించారు. క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతున్న దృ ష్ట్యా పడకలను పెంచే విషయం పై నిర్ణయం తీసుకుంటామన్నారు. రోగులకు అందుతున్న సేవల గురించి అక్కడ ఉన్న వైద్యులను అడిగి తెలుసు కున్నారు. పేద క్యాన్సర్ రోగులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంద సూచించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, నాట్కో కేంద్రం వైస్ చైర్మన్ నన్నపనేని సదాశివ రావు, ఆచార్యులు టివి శివరామకృష్ణ, కేంద్రం కో-ఆర్డినేటర్ అశోక్ కుమార్‌లు పాల్గొన్నారు.


లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి రామ్‌గోపాల్

## లోక్ అదాలత్‌లో 8,122 కేసులు పరిష్కారం

**ప్రజాశక్తి-గుంటూరు లీగల్**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ వైవిఎస్‌బిజి పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ ప్రారంభించారు.వైవిఎస్‌బిజి పార్థసారథి మాట్లాడుతూ విద్యావంతులు లోక్ అదాలత్‌ను చక్కగా ఉపయోగించు కుంటున్నారని, అలాగే తోటి నిరక్షరాస్యులకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా న్యాయసేవాధికార సంస్థల ద్వారా జరిగిన ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో జిల్లాలోని వివిధ న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన కేసులు పరిష్కరించటం జరిగింది. సివిల్ 452, క్రిమినల్ 7543, ప్రీలిటిగేషన్ కేసులు 127, మొత్తం 8122 కేసులు పరిష్కారం అయ్యాయి. లోక్‌అదాలత్ నిర్వహణకు సహకరించిన న్యాయవాదులు, పోలీసు సిబ్బందికి, ప్రభుత్వ సిబ్బందికి, కక్షిదారులకు న్యాయసేవాధికార తరపున ధన్యవాదాలు తెలిపారు.

**మంగళగిరి లోక్ అదాలత్‌లో 795 కేసులు**

**మంగళగిరి:** మంగళగిరి కోర్టులో శనివారం నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ మొత్తం 795 కేసులు పరిష్కారమయ్యాయి. క్రిమినల్ కేసులు 249 కాగా, ఎస్‌టిసిలు 517, మిగిలినవి సివిల్ కేసులో పరిష్కారమయ్యాయి. బ్యాంక్ పిఎల్‌సిలు 32 పరిష్కారం అయ్యాయి. సీనియర్ సివిల్ జడ్జి డి శేషయ్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ వాసుదేవ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. ప్రత్యూష, లోక్ అదాలత్ బెంచ్‌లో సభ్యులు, న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసులు పాల్గొన్నారు

**పొన్నూరు రూరల్‌లో 149 కేసులు**

**పొన్నూరు రూరల్ :** పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడి తగిన క్రిమినల్ కేసులు 81 , సివిల్ కేసులు 21, ఎన్ ఐ యాక్ట్ కేసులు 3, బ్యాంకు పి ఎల్ సి కేసులు 17, ఎస్‌టి సి కేసులు 27 పరిష్కరించుకోవడం జరిగింది. తద్వారా 1.05,55,142 కోట్ల లావా లావాదేవీల పరిష్కారం జరిగింది. కార్యక్రమంలో పొన్నూరు అదనపు సివిల్ జడ్జి డి.శ్రీదేవి, సూపరింటిండెంట్ లు కిషోర్, హరీష్, లోక్ అదాలత్ సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు అడ్వకేట్లు, కక్షిదారులుపాల్గొన్నారు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాణిక్య వరప్రసాద్ తదితరులు

## సామాజిక తత్వవేత్త పోతులూరి వీరబ్రహ్మం

**ప్రజాశక్తి-గుంటూరు**

తన కాలజ్ఞానం ద్వారా 17వ శతాబ్దంలో విలక్షణమైన భారతీయ సమాజంలోని కులమతాల అంతరాలు, సాంఘిక దురాచారాలు, ఆర్థిక అసమానతలపై తత్వ బోధనలతో సామాజిక చైతన్యం కలగచేసిన సామాజిక దార్శనికుడు పోతులూరి వీరబ్రహ్మం అని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో అంబేద్కర్, జాషువా, పూలే, పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సామాజిక తత్వవేత్త పోతులూరి వీరబ్రహ్మం-తాత్వికత' అంశంపై సదస్సు నిర్వహించారు. సభకు విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు అధ్యక్షత వహించారు. పోతులూరి వీరబ్రహ్మం 8వ తరం మనుమడు వీరభద్ర స్వామి, గోవిందమాంబ పీఠాధిపతి వీర కుమారస్వామి తత్వ గీతాలు ఆలపించారు. పోతులూరి వీరబ్రహ్మం తాత్వికత పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో కవి బి. విల్సన్, డిబిఎఫ్ అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ. నాగమల్లేశ్వరరావు, సామాజిక న్యాయవాది పి. ప్రసాద్, బి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## రాజ్యాంగ హక్కులపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- సత్తెనపల్లి టౌన్

రాజ్యాంగ హకులపై నియోజకవర్గ పరిధిలోని 9, 10 తరగతులవిద్యార్థులకు స్థానిక ప్రగతి పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం వకృత్వ పోటీలను నిర్వ హించారు. ఈ మేరకు సంఘ నాయకులు, న్యాయవాది ఎం.ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భారత దేశంలో పుట్టిన ప్రతిఒక్కరూ రాజ్యాంగం, వాటిలో పొందు పరచిన హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు.విద్యార్థులు రాజ్యాంగ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉం దన్నారు. ఈ పోటీలకు విద్యార్థుల నుండి అనూహ్య స్పం దన వచ్చిందన్నారు.



## పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం కలిగి ఉన్నప్పుడు జీవి తంలో ఎలాంటి సమస్య ఎదురైనా సమర్ధవంతంగా ఎ దుర్కోగలరని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ గట్టు రం గారావు అన్నారు. శనివారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆ ఫ్ చిలక లూరిపేట 36వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పట్టణంలోని మంజు నర్సింగ్ హోమ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు రామకృష్ణ, సేవా సమితి తరపున చేబ్రోలు శ్రీనివాసరావు, స్వాతి జ్యూయలర్స్ అధినేత శ్రీనివాసరావు, అన్నా పవన్‌కుమార్, మైలవరపు శివానందకుమార్, డాక్టర్ ప్రత్యూష అందించిన ఆర్థిక సహకా రంతో ఆరుగురు పేద మహిళలకు జీవనోపాధి నిమిత్తం కుట్టుమిషన్లు అందించారు ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ డిస్టిక్ట్ క్ల బ్ వైస్ చైర్మన్ కోలా విజయలక్ష్మి, అధ్యక్ష, కార్యదర్శులు నల్లమోతు రాజ్యలక్ష్మి, నార్నె జయలక్ష్మి, రోటరీ క్లబ్ అధ్య క్షుడు తాళ్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రేపు చిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న సత్తెనపల్లి పట్టణం స్టేట్ బ్యాంక్ రోడ్ లో గల మదర్ థెరిసా మల్టీ స్పెషాలిటీ హాస్పి టల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ వైద్యులు డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముప్పైఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వార్షిక పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సమస్య ప్రారంభంలోనే గుర్తిస్తే తీవ్రం కాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చునని సూచించారు. ఉచిత ఓపితో నవంబర్ 10 నుండి 14 వరకు షుగర్ పరీక్షలు మొత్తం రూ.500/- కే చేయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు చేయించుకున్న వారికి నవంబర్ 15 మంగళవారం షుగర్, థైరాయిడ్,హార్మోన్ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ నాగ ప్రియ మిన్నెకంటి వారిచే ఉచిత కన్సల్టేషన్ ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ప్రకాష్ రావు కోరారు.

# రాజీ మార్గమే రాజమార్గం

ప్రజాశక్తి-వినుకొండ

కోర్టుల చుట్టూ తిరిగి విలువైన సమయాన్ని కోల్పోవద్దని, రాజీ మార్గమే రాజమార్గమని మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషిద్ హుస్సేన్ అన్నారు. శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ ను వినుకొండ కోర్టులో నిర్వహించారు.

లోక్ అదాలత్‌లో రాజీ పడిన బ్యాంకు కేసులు, ప్రామి సరీ నోట్ , చెక్ బౌన్స్ , మనోవర్తి, భార్యాభర్త తగాదాలు, గృహ హింస, విడా కులు, తగాదాలు, ప్రైవేట్ కంప్లైంట్స్, ప్రి లిటిగేషన్ కేసులు,పెట్టీ కేసులు, ఇతర కేసు లు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేయడం జరిగింది. మొత్తం సుమారు 100 రాజీ పడిన సివిల్,క్రిమినల్, పిలెసి, చెక్ బౌన్స్, మెయిన్టెనేన్స్, బ్యాంక్ కేసులను మెగా లోక్ అదాలత్‌లో పరి ష్కరించి రూ.13,64,075 కక్షి దారులకు ఇప్పించడం జరిగింది. అలాగే, ఎస్‌టిసి కేసులు సుమారు 300 పరి ష్కరించినట్లు న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ను ఎలా సద్వినియోగం చేసు కోవాలో న్యాయమూర్తి వివరించారు. సమ స్యలను సామరస్యముగా రాజీ పద్ధ తులలో పరిష్కరించుకోవాలని, వివాదాలకు దూరం గా ఉండాలని, చట్టలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.



వినుకొండలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషిద్ హుస్సేన్

## కక్షిదారులకు లోక్ అదాలత్ వరం

ప్రజాశక్తి-మాచర్ల

క్షణికావేశంలో కేసులలో ఇరుక్కోని కోర్టుల చుట్టు తిరిగే కక్షిదారులకు లోక్ అదాలత్‌లు ఎంతో ఉపయోగకరమైనవని స్థానిక కోర్టు న్యాయమూర్తి సిహెచ్ మధుబాబు అన్నారు. స్థానిక కోర్టు ఆవ రణలో మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్‌లో 415 కేసులు పరి ష్కారమైనట్లు తెలిపారు. సివిల్ కేసులు 26, క్రిమినల్ కేసులు 132, నేరాన్ని ఒప్పుకున్న కేసులు 252, ప్రీ లిటికేషన్ కేసులు 5 పరిష్కారమైన వాటిలో ఉన్నాయి.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధం: ఎమ్మెల్యే కాసు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

ప్రజా సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తానని గురజాల నియో జకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యా లయంలో శనివారం విలేకరుల సమా వేశం నిర్వహించారు. మహేష్‌రెడ్డి మాట్లా డుతూ రోడ్డు విస్తరణ పనులు వేగ వంతంగా జరుగుతున్నాయని, స్థానిక మసీదు కాంప్లెక్స్ నుండి గుంటూరు బస్టాండ్ వరకు షాపుల యజమానులతో మాట్లాడటం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పిడుగురాళ్లను మరింత సుంద రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.. 10.50 మీటర్ల మేరకు షాపుల అక్ర మణలను తొలగించటానికి వాటి యజ మానులు, ముస్లిం మత పెద్దలు ముం దుకు రావటం సంతోషకరమన్నారు. అభి వృద్ధిపై చర్చించేందుకు తాను ఎప్పుడు సిద్ధంగానే ఉన్నానని, ఒక్కడినే వస్తానని, లెక్కలతో వస్తానని, ఏ పార్టీ వారు వచ్చినా తాను సిద్ధంగా ఉంటానని తెలి పారు. అభివృద్ధిపై చర్చ కార్యక్రమానికి ఆదివారం అందరు హాజరు కావాలని అన్నారు. ఏ రాజకీయ పార్టీ వారైనా ఉద యం 10 గంటలకు ఆర్‌అండ్‌బి బంగ్లా వద్దకు రావాలని సూచించారు. సమా వేశంలో మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు చింతా వెంకట రామారావు, వైస్ ఛైర్మన్‌లు కె. ముక్కంటి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎండీ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేదల పరిస్థితి దయనీయం



ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రజలను అర్థించి, అధికారంలోకి వచ్చిన సీఎం జగన్, ప్రజలకు ఉన్న అన్ని అవకాశాలను హరించి వేశారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమ ర్శిం చారు. స్థానిక 20వ వార్డులో శనివారం తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత దేశంలో ఒక్క వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కరెంటు, ఆర్టీసీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, నీటి పన్ను, ఇంటి పన్ను, పెట్రోల్, డీజిల్ పై ఏ రాష్ట్రంలో లేని విధంగా పన్నులు ఉన్నాయని, నిత్యా వసర వస్తువుల ధరలతో పేదల పరిస్థితి రాష్ట్రంలో దయనీయంగా మారిందని విమర్శించారు. స్థానిక మంత్రి నియో జకవర్గానికి కొత్త పనులు ఏమీ తేలేకపోయినా, తన హయాంలో తెచ్చిన పనులు పూర్తి చేయగలిగితే చాలని, అంతకంటే ఆమె నుండి ఆశించినా ప్రయోజనం శూన్యమని అన్నారు.

## నేడు 'చాదస్తం-చైతన్యం' సదస్సు

ప్రజాశక్తి- నరసరావుపేట

రసరావుపేట సమీపంలోని లింగంగుంట్ల శంకరభారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్దుకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవధాని గరికపాటి నరసింహారావుతో నేడు 'చాదస్తం-చైతన్యం' అవగాహనా సదస్సు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఫౌండేషన్ అధ్యక్షులు మద్దుకూరి అశోక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న ఈ సదస్సులో పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనాల్సిం దిగా కోరారు.

# టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడ్కో ఇళ్ళ నిర్మాణాలకు పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసయాదవ్ డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ళు-పేదలకు కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ నాయకులు టిడ్కో ఇళ్ళ నిర్మాణాలను, జగనన్న కాలనీలను జనసేన పార్టీ నాయ కులు శనివారం పరిశీలించారు . పట్టణం లోని టిడ్కో గృహాలు నిర్మాణ దశలోనే ఆగి పోవడంపై జనసేన నిరసన వ్యక్తం చేసింది. టిడ్కో గృహల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వ హించింది. అనంతరం పాకాలపాడు, కం కణాలపల్లి, ధూళిపాళ్ల,రాజుపాలెం, రెడ్డి గూడెం,గణపవరం గ్రామాలలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పాకాల పాడులో నివాసానికి పనికిరాని ప్రాంతంలో స్థలాలను కేటాయించారని, ఈ స్థలం కాకుం డా మరో చోట కేటాయించాలని డిమాండ్ చేశారు. **చిలకలూరిపేట:** పసుమర్రు, గుదే వారిపాలెంలలో నిర్మిస్తున్న జగనన్న కాల నీలను సందర్శించినట్లు జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలు అంతా మోసమని, ఒక్క ఎకరం విలువ రూ. 10 లక్షలు మార్కెట్ రేటు ఉంటే రూ.35 లక్షలు పెట్టి కొనుగోలు చేశారని విమ ర్శించారు. **తెనాలి:** ఎన్నికల వాగ్దానాల్లో 98 శాతం అమలు చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందనవి, అదంతా ప్రచారార్భాట మేననిన జనసేన పార్టీ జిల్లా అద్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. రూరల్ గ్రామం నేలపాడు జగనన్న కాలనీలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. జగనన్న కాలనీల్లో భూసే కరణ మొదలు ఇసుక, మెటీరియల్ సప్లై అన్నింటా అవినీతేన్నారు దీనిపై బహిరంగ చర్చకు జనసేన సిద్ధమని, అందుకు ఎమ్మెల్యే సిద్ధమేనా అని అంటూ సవాల్ విసిరారు.



పాకాలపాడు వద్ద జగనన్న కాలనీని పరిశీలిస్తున్న జనసేన పార్టీ నాయకులు

# టిడ్కో లబ్ధిదారులను మోసం చేస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి- వినుకొండ

టిడ్కో గృహాల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. శనివారం టిడిపి ఆధ్వర్యంలో పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో గల టిడ్కో సముదాయం వద్ద బాధితులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పివి సురేష్ అధ్యక్షుతన జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంజనేయులు హాజరై మాట్లాడారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం చేతకాకపోతే తమకు అప్పగిస్తే మూడు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తామని అన్నారు. లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఇచ్చే వరకు వారికి టిడిపి అండగా ఉంటుందని, నిరంతర పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు వైసిపి ప్రభుత్వం మోసం చేస్తోందని ఆయన మండిపడ్డారు. వినుకొండలో 4096 మంది పేదలకు ఎన్టీఆర్ గృహ కల్ప కింద రూ.220 కోట్లతో టిడ్కో ఇళ్లు మంజూరు చేసి ఫేస్-1 కింద 1440 ఇళ్లు తొంబై శాతం పూర్తి చేశామని, పది శాతం పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వడంలో వైసిపి



ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పేదల పట్ల బాధ్యత లేకుండా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తన వ్యక్తిగత స్వార్థం కోసం 5వేల మంది పేదలకు ఏడు కిలోమీటర్ల దూరంలో కొండల్లో ఒక సెంటు స్థలమిచ్చి వారి గొంతు కోశాడని విమర్శించారు. టిడిపి హయాంలో టీడ్కో నిర్మాణానికి 27 ఎకరాలు కేటాయిస్తే 14 ఎకరాలకే పరిమితం చేసి మిగిలిన 13 ఎకరాలు స్వాహా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు పథకంలో ఐదు వేల కోట్లు దోపిడీ చేశారని, శ్మశానాలు వాగుకుంట పోరంబోకుల్లో కూడా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి దోపిడి చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి షమీంఖాన్,రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార జానీ బాషా తదితరులు పాల్గొన్నారు

## 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-తాడికొండ

ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శాఖా గ్రంథాల యాధికారి గింజపల్లి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలలో తెలిపారు. 14న బాలల దినోత్సవం 15న పుస్తక ప్రదర్శన మాదకద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాధాన్యత, 16న ఎస్సార్ రంగనాథన్ పాతూరి నాగభూషణం అయ్యంకి, వెంకట రమణయ్యలను స్మరించుట, 17న కవి సమ్మేళనం సెమినార్లు, రచయితల సందేశాలు, 18న చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వం, క్విజ్ క్రీడల పోటీలు ,19న దిశా చట్టం, మహిళా సాధికారత, 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన ముగింపు కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## దళితులకు కులధృవీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రభుత్వ కార్యాలయాల్లో దళితులకు కులధృవీకరణపత్రాలు అందజేయాలని ఉండవల్లిలోని రాజగృహ అంబేద్కర్ కార్యాలయం నిర్వాహకులు కాకుమాను రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిని విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ సర్క్యులర్ నెంబరు 10956సివి-97-2 క్లాజు 8లో 4వ పేజీని వెంటనే తొలగించాలని అన్నారు. 1998లో ఇచ్చిన మెమోను అడ్డంపెట్టుకొని దళితులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్సి కులధృవీకరణ సర్టిఫికెట్ నిరాకరించడంపై దళితులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారని తెలిపారు. కలిసొచ్చే దళిత సంఘాలను కలుపుకొని దీనిపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సమాజంలో ప్రతి వ్యక్తి తనకు ఇష్టమైన మతాన్ని స్వీకరించే హక్కు ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు ఇళ్ళవెంట వచ్చి విచారించి బిసి సి సర్టిఫికెట్లు తొలగింపు అధికారం వారికి లేదని వివరించారు. ప్రభుత్వ అధికారులు ఇలా తప్పులు చేసుకుంటూ పోతే రేపు బోనులో నిలబడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్‌కు రూ.10వేల వితరణ

ప్రజాశక్తి-మంగళగిరి

గుంటూరు, ప్రకాశం, నెల్లూరు రెవెన్యూ జిల్లాల పరిధిలో గల వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-203కు మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్వ కార్యదర్శి, గౌరవసలహాదారు అవ్వారు కృష్ణారావు రూ.10వేలు విరాళం ప్రకటించారు. ఈ మేరకు చెక్‌ను శనివారం ఉదయం ఆయన మంగళగిరి ఎకో పార్కులో అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఉద్దంరాజు పెద్దిరాజు, కార్యదర్శి వీసం వెంకటేశ్వరరావు, సహాయకార్యదర్శి అంకం శ్రీనివాసరావు, కోశాధికారి గోలి బాలమోహన్ రావులకు అందజేశారు. తొలుత చినకాకానిలోని ఫైన్ ఆనందశరణాలయం4వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు, ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, ఫైన్ ఆనంద శరణాలయం వ్యవస్థాపకులు డి.జి.నాయక్ పాల్గొన్నారు.

## యోగాతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-తెనాలి

యోగాతో మానసికోల్లాంస పొందవచ్చని, మానసిక, శారీరక ప్రశాంతతకు ఇది తోడ్పడుతుందని, యోగా గురువు వెంకట సురేష్ బాబుఅన్నారు. శనివారం అగగండి చెబుతాం...సామాజిక చర్చా వేదికలో యోగా..ఇంటింటికి పాగా అన్న అంశంపై స్థానిక రత్నా ఫార్చ్యూన్ కల్యాణ మండపంలో నిర్వాహకులు దిలీప్ రాజా అధ్యక్షతన చర్చా వేదిక జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా గురువు మాట్లాడుతూ యోగాసనాలతో చేకూరే ప్రయోజనాన్ని వివరించారు. బిపి, షుగర్, మానసిక అందోళన, నిద్రలేమి వంటివి యోగాతో దూరమౌతాయన్నారు. ఆధునీక జీవనశైలిలో ప్రతి మనిషి మానసిక ఒత్తిడికి గురౌతున్నారని, వాటిని దూరం చేసే ఒకే ఒక్క ఆయుధం యోగా అన్నారు. యోగాసనాలు ఎలా వేయాలి, ఎంతసేపు వేయాలన్నది ప్రయోగాత్మకంగా వివరించారు. పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో ఎస్వీ యోగా కన్వీనర్ ఎం.రమణయ్య, బాపిలాల్, పలువురు చర్చావేదిక సభ్యులు పాల్గొన్నారు.

# సెలవుల్లో తరగతుల నిర్వహణ

- విద్యార్థుల మానసికోల్లాసానికి విఘాతం
- ప్రశ్నించిన ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు బాలాజీ



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి- మంగళగిరి

విద్యార్థుల మానిసికోల్లాసానికి విఘాతం కలిగించేలా సెలవు రోజుల్లో నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలాజీ అన్నారు. రెండో శనివారం సెలవు అయినప్పటికీ పట్టణంలోని నారాయణ, చైతన్య పాఠశాలలు విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తుండటంతో శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లి ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని బాలాజి తెలిపారు. నిబంధనలు నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలకు వర్తించవా అని ప్రశ్నించారు. వివిధ విద్యా సంస్థలు తరగతులు నిర్వహిస్తుండటంతో ఎస్ఎఫ్ఐ నాయకులకు వచ్చిన సమాచారం మేరకు వెళ్లి సెలవు ఇవ్వాలని కోరారు. వారానికి ఒకసారి వచ్చే ఆదివారం నెలకి ఒకసారి వచ్చే రెండో శనివారం వంటి సెలవులు కూడా అమలు జరపకపోతే విద్యార్థులు ఒత్తిడుల నుండి బయటపడి వారి మానసికోల్లాసాన్ని ఏ విధంగా సంపాదించుకోగలరని అన్నారు. వారి తల్లిదండ్రులతో స్నేహితులతో కలిసి సమయాన్ని ఎప్పుడు గడుపుతారాని అన్నారు. వారి వ్యక్తిగత కార్యకలాపాలు సెలవు దినాలలో మాత్రమే విద్యార్థులు వినియోగించుకుంటారని వారికి సెలవు దినాలలో కూడా చదువుల పేరుతో ఒత్తిళ్ళకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నుండి వచ్చిన సమాచారం మేరకు ఆయా విద్యా సంస్థలకు వెళ్లి విద్యాసంస్థలకు వెళ్లి సెలవు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నా, సందీప్, అష్రఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని కార్మికుల నిరసన




నవులూరులో నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

రాజధాని ఏరియా పారిశుధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, పని భద్రత కల్పించాలని శనివారం మండలంలోని నవులూరు గ్రామంలో కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాజధాని ఏరియా పారిశుధ్య కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, సంఘం నాయకులు కట్టెపోగు నాగమణి మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పని భద్రతకై ఈ ఏడాది డిసెంబర్‌తో సుమిత్ కంపెనీ టెండర్ పూర్తికావస్తున్న నేపథ్యంలో కొత్త టెండరును సిఆర్‌డిఏ అధికారులు పిలవాలని కోరారు. కార్మికులకు కూడా మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న విధంగా రూ.15 వేల జీతం, రూ.6వేల మెడికల్ అలవెన్స్ కలిపి రూ.21వేలు ఇవ్వాలని కోరారు. కార్మికులకు ఇప్పటికీ 4వ నెల గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఆర్థిక సమస్యలతో కుటుంబాలు సతమతమవ్రుతున్నాయని అన్నారు. తక్షణం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాన్ని వెంటనే ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజధాని పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే వారి పెండింగ్ జీతాలు చెల్లించాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే తమ ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తెగి విరిగిన స్తంభాలు

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

మండల పరిధిలోని కుంచనపల్లిలో విద్యుత్తు లైన్లు మరమ్మతులు చేస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తెగడంతో రెండు విద్యుత్ సిమెంట్ స్తంభాలు విరిగిపోయాయి. శనివారం విద్యుత్ అధికారులు విద్యుత్తు లైన్లు మరమ్మతులు చేసే క్రమంలో రోడ్డు పక్కన ఉన్న చెట్టు నరికేస్తున్నారు. చెట్టు ఒక్కసారిగా విద్యుత్తు లైన్ల పై పడి, విద్యుత్ వైర్లు తెలిగి పోయాయి. దీంతో స్తంభాలు విరిగి పోయి నేలకొరిగాయి. ఆ సమయంలో రోడ్లపై జనసంచారం లేకపోవడం వలన, ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్ల లేదు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. రెండో శనివారం



విరిగిన స్థంబాలు

కావడంతో విద్యార్థులకు పాఠశాలలు సెలవు ఇవ్వడం, స్కూల్‌కి వెళ్లే సమయంలో ఎవరు రోడ్లపైకి రాకపోవడం వలన గండం తప్పిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. దాదాపు 10 గంటల పాటు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది.

## కాలువల్లో పారిశుధ్యం మెరుగుపర్చాలి

ప్రజాశక్తి - తాడేపల్లి



పిచ్చిమొక్కలతో పూడుకుపోయిన కాలువలు

పట్టణంలోని పోలీస్టేషన్ వెనుక బజారులోని కాలువల్లో పారిశుధ్యం మెరుగు పర్చాలని స్థానికులు వాపోతున్నారు. ఈ డ్రెయినేజీ కాలువలను ఎవరూ పట్టించు కోవడం లేదని కాలువల పక్కన పిచ్చిచెట్లు మొలిచి దోమలకు ఆవాసాలుగా మారాయని వాపోతున్నారు. అసలే శీతాకాలం, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క కాలువలో తీసిన చెత్తను రోడ్డుమీద వేసి రోజుల తరబడి తీయకపోవడంతో మరల అదే చెత్త రోడ్డుమీదకు వచ్చి ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉందని స్థానికులు . వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని పారిశుధ్య పనులను మెరుగు పర్చాలని కోరారు.



## విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బిసి కాలనీలోని వేజళ్ళ వెంకటసుబ్బారావు మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల్లో విద్యార్థులకు శనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కథలు రాయటం, చిత్రలేఖనం, బొమ్మలకు రంగులద్దటం, ఇంగ్లీష్ పదకోశం, గణిత సమస్యల సాధనపై పోటీలు నిర్వహించారు. వేజళ్ళ వెంకటసుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులో పోటీ తత్వాన్ని పెంచేందుకు, వారిలో నిగుణీకృతమైన సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



మహబుసుభానిని సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

## ఎన్‌టిఆర్ విలక్షణమైన శైలిపై సమీక్ష

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో శకపురుషుని శతజయంతి పేరిట నిర్వహిస్తున్న వేడుకల్లో సోమవారం నుంచి శుక్రవారం వరకూ ప్రదర్శించిన ఎన్‌టిఆర్ చిత్రాలపై శనివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో సమీక్ష జరిగింది. అలాగే ఎన్టీఆర్ విలక్షణమైన రాజకీయ, సినీ జీవితంపై వై.పాణిరావు, గుత్తా వెంకటరత్నం ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులు షేక్ మహబుసుభానిని సత్కరించారు. కార్యక్రమంలో ఈదల పూర్ణచంద్, అయినాల మల్లేశ్వరరావు, మాదల కోటేశ్వం రావు, జగన్, ఎం.రాఘవరావు, వి.ప్రసాద్, బి.మోహనరావు, టి.పెద్దిరాజు, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంక్షేమానికి నారా లోకేష్ భరోసా

ప్రజాశక్తి- మంగళగిరి



స్వర్ణకారుల సంక్షేమానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. స్వర్ణకారుల వృత్తి పరికరాలను పూర్తిగా ఉచితంగా ఇచ్చేందుకు హామీ ఇచ్చారు. అలాగే శనివారం 150 మంది స్వర్ణ కారుల సంక్షేమం కోసం ప్రమాద బీమా సౌకర్యం కల్పించి సంబంధిత పత్రాలను శనివారం ఆయన నివాసంలో వారికి అందజేసి భరోసా కల్పించారు. అకాల మరణం చెందిన పేద స్వర్ణకారుల పిల్లల ఉన్నత విద్యకు అవసరమైన ఖర్చులను భరించటానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. నిరుపేద స్వర్ణకారులకు అవసరమైన అధునాతన కొలిమి, ఇతర తయారీ సామగ్రి, వృత్తిపరమైన పనిముట్లను ఉచితంగా అందచేస్తానని హామీయిచ్చారు. నారా లోకేష్ అభిమానానికి, లక్ష్మి నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు గుంటి నాగరాజు, కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు, సభ్యులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, వింజమూరి ఆశాబాల, సంఘ కోశాధికారి పడవల మహేష్, సభ్యులు కందుల నాగార్జున, కె. చిరంజీవి, ఎన్.కోటేశ్వర రావు, నరేశ్, నవీన్, బద్దే శ్రీనివాసరావు, టి.సతీశ్, సాంబశివ రావు, పాల్గొన్నారు.

## నేడు ఆవాజ్ జిల్లా మహాసభ

**ప్రజాశక్తి-గుంటూరు :** స్థానిక సీతారామ్ నగర్‌లోని మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ హాల్లో ఆదివారం నిర్వహిస్తున్న అవాజ్ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలిన సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎ.చిష్టీ కోరారు. శనివారం బ్రాడీపేట, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహాసభల కరపత్రాలను ఆవాజ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిష్టీ మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్.సాబ్జి, బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ ఛైర్మన్ ఎంకెఎస్ మొహిద్దీన్ హాజరవుతారన్నారు. అవాజ్ 20 ఏళ్ల నుండి మైనార్టీల అభివృద్ధి, భద్రత, లౌకిక సంబంధాలు బలపడటం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కావున ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో అవాజ్ జిల్లా నాయకులు ఎస్.ఎ.కె. జిలానీ, షేక్.అబ్దుల్ సలీం, షేక్.ఇస్మాయిల్, షేక్.ఖాసింవలి, షేక్.యూసుఫ్ పాల్గొన్నారు.



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, తదితరులు

## ఆర్‌విఆర్ అండ్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

**ప్రజాశక్తి-గుంటూరు :** హైదరాబాద్‌కు చెందిన డెల్టా టెక్నాలజీస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల నుంచి 10 మంది విద్యార్థులు రూ.4 లక్షల ప్యాకేజితో ఉద్యోగాలు పొందారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ ఏడాది ఉద్యోగాలు సాధించిన వారి సంఖ్య 809కి చేరటం గర్వకారణంగా ఉందన్నారు. శనివారం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు తదితరులు ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కంపెనీ మానవ వనరుల విభాగాధిపతి జోమాచ్యుస్ ఉద్యోగ నియామక పత్రాలు అందచేశారు.

## భాష్యం బ్లూమ్స్‌లో ఉత్సాహంగా స్పోర్ట్స్ మీట్

**ప్రజాశక్తి-గుంటూరు**



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న భాష్యం రామకృష్ణ

విద్యార్థి దశ నుండే పిల్లల్లో క్రీడల్లో ఆసక్తిని పెంపొం దించాలని, శారీరక, మానసిక వికాసం క్రీడలతోనే సాధ్యమని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గత మూడు రోజులుగా స్థానిక వైశ్యాబ్యాంక్ కాలనీలో భాష్యం భ్లూమ్స్ సెకండరీ క్యాంపస్ గ్రౌండ్‌లో బ్లూమ్స్ ఇంట్రాహౌస్ స్పోర్ట్స్ మీట్ వార్షిక క్రీడల్లో మూడోరోజు క్రీడలకు రామకృష్ణ హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీతత్వం విద్యార్థుల ఎదుగుదలకు, ఉన్నత అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. మొదటి రోజు ముఖ్య అతిథిగా ఐఆర్‌ఎస్ఇఇ బొప్పూడి శ్రీనివాసు, రెండోరోజు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్.కె.మౌలాలికి హాజరై ప్రసంగించారు. మూడు రోజులపాటు జరిగిన క్రీడలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. అనంతరం క్రీడల్లో విజేతలైన తల్లిదండ్రులుక మెమోంటోలు, విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో భాష్యం విబిసి క్యాంపస్ ప్రిన్సిపాల్ నాగేంద్రప్రసాద్, భాష్యం బ్లూమ్స్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న నీలకంఠన్

## ఉత్తమ విద్యా సంస్థలకే ర్యాంకింగ్

### విజ్ఞాన్‌లో జాతీయ సదస్సులో నీలకంఠన్

**ప్రజాశక్తి-గుంటూరు :** విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో ఉన్నత విద్యను అందిస్తూ, పరిశోధనలను ప్రోత్సహించే విద్యాసంస్థలకే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లభిస్తుందని తమిళనాడులోని కలసలింగం, శస్త్ర యూనివర్సిటీల మాజీ ప్రొఫెసర్ టీ.ఆర్.నీలకంటన్ పేర్కొన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఐక్యూఏసీ ఆఫీస్ ఆధ్వర్యంలో 'నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఎఫ్): ఏ వే టు ప్రొసీడ్ అండ్ సెల్-ఎవాల్యూయేషన్ ఆఫ్ ద ఇనిస్టిట్యూషన్' అనే అంశంపై వన్‌డే జాతీయస్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించారు. నీలకంటన్ మాట్లాడుతూ టీచింగ్-లెర్నింగ్ అండ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ అవుట్‌కమ్స్, అవుట్‌రీచ్ అండ్ ఇన్‌క్లుసివిటీ, పర్సప్షన్ విభాగాల్లో ఉత్తమంగా నిలిచే విద్యాసంస్థలకే మెరుగైన ర్యాంకింగ్ లభిస్తుందన్నారు. వీటితో పాటు టీచింగ్, రీసెర్చ్, సైటేషన్స్, ఇంటర్నేషనల్ అవుట్‌లుక్, ఇండస్ట్రీ ఇన్‌కమ్ అనే అంశాలు కూడా కీలకమైన పాత్ర పోషిస్తాయన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ రావాలంటే ప్రొఫెసర్లు విద్యార్థులకు ఏ విధమైన నాణ్యమైన విద్య అందించాలి..? విద్యార్థులు, అధ్యాపకులను పరిశోధనల వైపునకు ఎలా ప్రోత్సహించాలి..? వంటి విషయాలను ప్రొఫెసర్లకు వివరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఐక్యూఏసీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం హామీలు నెరవేరేనా?

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అభివృద్ధి పథకాల పనులు చేపట్టడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ పథకాలు ఒక్కటి పూర్తి కాలేదు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లవుతున్నా అభివృద్ధి పథకాలకు సంబంధించి ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో రూ.903 కోట్ల వ్యయంతో గుంటూరులో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పథకం 52 శాతం మేరకు పనులు జరిగాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులు 2019 మే నెల నుంచి అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ పనులను పూర్తి చేసేందుకు గత మూడున్నర ఏళ్లుగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఎవరూ చొరవ చూపలేదు. మూడున్నర ఏళ్ల తర్వాత శనివారం సిఎం ముస్తాఫా చేసిన విజ్ఞప్తిపై సిఎం జగన్ స్పందిస్తూ రూ. 287 కోట్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ పనులు ఎప్పటిలాగా పూర్తవు తాయనేది ప్రశ్నార్థకంగా మారింది. అలాగే గుంటూరు ప్రజా ప్రతినిధులు గత మూడున్నర ఏళు గా శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలతో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్తున్నారు. ఇప్పటి వరకు నిధుల కేటాయింపు జరగలేదు. తాజాగా సిఎం జగన్ గుంటూరు సభలో శంకర్ విలాస్ బ్రిడ్జినిర్మాణానికి రూ.131 కోట్లు కేటాయిస్తున్నామని ప్రకటించారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణ కూడా కొంత అవసరం ఉంది. ఈ అంశంపై ఇంత వరకు డిపిఆర్ తయారు కాలేదు. 2013లో గుంటూరులో రూ.460 కోట్లతో ఇంటింటికి 24 గంటల తాగునీటి సరఫరాకు ఉద్దేశించిన సమగ్ర రక్షిత నీటిపథకం పనులు ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయి. 24 గంటల సంగతి అలా ఉంచితే రోజుకు కొన్ని ప్రాంతాల్లో గంట సేపుకూడా నీరు రాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ తరచూ పైపు లైన్ల మరమ్మత్తుల సమస్యలు వెంటాడుతున్నాయి. అలాగే పత్తిపాడులో సీఎం జగన్ జనవరి ఒకటో తేదీన జరిగిన సభలో ఇచ్చిన హామీలు ఇప్పటికి కార్య రూపం దాల్చలేదు. పత్తిపాడులో పత్తిపాడు-పర్చూరు రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. పెదనంది పాడులో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం, పెదనందిపాడులో డ్రైయిన్ల నిర్మాణం, సిసి రోడ్లు, క్రీడా వికాస కేంద్రం నిర్మాణంకు అనుమతి ఇస్తున్నట్టు సిఎం పత్తిపాడు సభలో ప్రస్తావించారు.

ప్రత్తిపాడులో సిఎం హామీలుఇచ్చి 11నెలలు అయినా ఇంతవరకు వీటిని పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో గుంటూరు ఛానెల్ విస్తరణ, పొడిగింపు పనులు ఇంత వరకు ప్రారంభం కాలేదు.

సిఎం జగన్ పల్నాడు జిల్లాలో వరికపూడిశెల ఎత్తిపోతల నిర్మాణం, పల్నాడు దుర్భిక్ష నివారణ పథకం, వాటర్ గ్రిడ్ పథకాలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి. ప్రజాప్రతినిధులు మారుతున్నారు. కొన్ని అభివృద్ధి పథకాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే చందంగా ఉండగా మరికొన్ని నత్తనడక సాగు తున్నాయి. ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోకోవడం, కనీసం సిఎం హామీలపై ఉన్నతాధికారులు కూడా పట్టించుకోకపోవడం వల్ల సిఎం హామీలు కూడా నీటి మూటలుగా మిగిలిపోతున్నాయి.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎంగా ఉండగా ఆయన బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలపై ఉన్నతాధికారులు స్పందించే వారు. ఇప్పుడు ఆ రీతిలో ఫాలో అప్ పూర్తిగా తగ్గింది.

**ఎవిడి శర్మ**

(వీక్షణం)

# సంఘటిత పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

**ప్రభుత్వ విధానాలు - వ్యవసాయ కార్మికులపై ప్రభావం' సదస్సులో వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు**

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్**

సరళీకృత ఆర్థిక విధానాలు అమలైన తర్వాత వ్యవసాయ రంగంలో విదేశీ శక్తుల జోక్యం పెరిగిందని, మోడీ కార్పొరేట్ వ్యవసాయం పేరుతో బహుళ జాతి సంస్థలకు ద్వారాలు తెరుస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా రైతాంగం, వ్యవసాయ కార్మికులు పోరాటాలు తీవ్రం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం మంగళగిరి మండలం కాజగ్రామంలో జొన్న కూటి వీర్లంకయ్య నగర్‌లో గుంటూరు జిల్లా వ్యవసాయా కార్మిక సంఘం 29వ మహాసభ నాయకులు బి కోటేశ్వరి, వెంకటరమణ, బి సంసోన్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సంఘం జెండాను సీనియర్ నాయకులు కాటం రాజు ఎగురవేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ జొన్నకూటి వీర్లంకయ్య చిత్రపటానికి రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయలపాట శివనాగ రాణి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భీమిరెడ్డి కోటేశ్వరి, ఈమని అప్పారావు కాజగ్రామంలోని పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి జెట్టి బాలరాజు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రభుత్వ విధానాలు - వ్యవసాయ కార్మికులపై ప్రభావం' సదస్సులో వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతు వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయని, భూస్వాములు పెట్టుబడిదారీ భూస్వాములుగా మారారని తెలిపారు హరిత విప్లవం పేరుతో ధనిక రైతాంగాన్ని సృష్టించార న్నారు. గ్రామీణ ఉపాధి పథకంలోని నిధులు తగ్గిస్తూ ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పెట్టుబడిదా రులకు, కార్పొరేట్లకు రెండు సంవత్సరాల కాలంలో నాలుగున్నర లక్షల కోట్లు సబ్సిడీగా ఇచ్చిన ప్రభుత్వం ఉపాధికి రెండు లక్షలు కేటాయించ మంటే కేటాయించడం లేదని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఉపాధి కూలీలకు రోజుకు రూ.600వేతనం, కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని వాటిని సాధించినందుకు సంఘటతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగంలో యాంత్రికరణ జరగడం వల్ల వ్యవసాయ కార్మికులు పని దినాలు కోల్పోయారని, పనిచేయడానికి పని లేక నానా అవస్థలు పడుతున్నారని అప్పుల పాలవుతున్నారని తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పథకానికి ప్రాముఖ్యత ఉందని దీనిని కాపాడుకునేందుకు వ్యవసాయ కార్మికులందరూ ఉద్యమించాలని కోరారు. రాబోయే కాలంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ గ్రామాన విస్తరించి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు గత మూడు సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాలను కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. రాబోయే కాలంలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసుకునే దానికోసం వ్యవసాయ కార్మికులందరూ పేద రైతులు, కౌలు రైతులు సంఘ టితంగా ఉద్యమించాలని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల సమగ్ర సట్టాన్ని అమలు చేయాలని, పేదలకు భూ పంపిణీ చేయాలని, అలాగే జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల కేటాయించాలని, ప్రభుత్వం ఇచ్చిన భూములలో మెరుకలు వేయించాలని, ప్రభుత్వ భూముల్లో గత పది పదిహేను సంవత్సరాల గా నివాసముంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని మహాసభ డిమాండ్ చేస్తుందని తెలిపారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి .ప్రసాద్ రెడ్డి సౌహార్ద సందేశం ఇచ్చారు.

## వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న దడాల సుబ్బారావు


సుందరయ్య విగ్రహానికి నివాళి


హాజరైన ప్రతినిధులు


జెట్టి బాలరాజు, ఈమని అప్పారావు

## 17 మందితో నూతన కమిటీ

**అధ్యక్ష, కార్యదర్శులుగా జెట్టి బాలరాజు, ఈమని అప్పారావు**

**9 మందితో వ్యకాస మహిళా కన్వీనింగ్ కమిటీ**

వ్యవసాయా కార్మిక సంఘం గుంటూరు జిల్లా నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా జెట్టి బాలరాజు, ఈమని అప్పారావు ఉపాధ్యక్షులుగా బి. కోటేశ్వరి , పాశం రామారావు సహాయ కార్యదర్శులుగా వెంకటరమణ, బి. సంసోను తోపాటు మరో పదకొండు మందిని జిల్లా కమిటీని ఎన్నుకున్నది.తొమ్మిది మందితో మహిళా కన్వీనింగ్‌కమిటీని, కన్వీనర్‌గా బి కోటేశ్వరిని ఎన్నుకున్నారు.